# కరుణ

ఎమ్. హేమలత



"అనూ ...! నా కళ్ళజోడూ, కత్తెర ఇలా పట్టుకురా."

రామారావు వేసిన కేకకి చేస్తున్న పనిని అక్కడే వదిలేసి గబగబా వచ్చింది అన్నపూర్ణ. కుర్చీలో కూచున్న రామారావుకి కళ్ళజోడు అందిస్తూ, "ఉత్తరం చదవటానికి కత్తెరెందుకో...! ?" అంది అన్నపూర్ణ

"కనిపించటంలా ... ? సాదా వుత్తరం కాదే యిదీ...అల్లుడు స్టేట్స్ నుండి రాసిన వుత్తరం. ఈ ఫారిన్ వుత్తరాలని ఎన్నిమార్లు చింపినా – ఎటునుండి మొదలెట్టి చింపాలో అర్థమై చావదు..." వుత్తరాన్ని కత్తెరతో కట్ చేస్తూ అన్నాడు, రామారావు.

'కబుర్లేవిటో చెప్పరాదూ, మీలో మీరే చదువుకోకపోతే ...!" అన్నపూర్ణ గోడ కానుకొని చతికిలబడుతూ అంది.

"సొంతం చదవనివ్వవే చెప్తాను. ఆఁ అల్లుడూ – కరుణ ప్రియను తీసికొని ఈ నెలాఖరుకి వస్తారట. పుట్టిన పాపాయికి 'ఉష' అని పేరు పెట్టారట."

వింటున్న అన్నపూర్ణ హృదయం బాధతో అలమటించింది. తను కన్నకూతురు, తన నోముల పంట – ఉష – అల్పాయుష్షుతో తనువు చాలించింది. ఉష వద్దనుండి వుత్తరం అంటే ఎంత వుబలాటపడేది తను. ఉష వస్తున్నానని వుత్తరం వస్తే ఎంతలా ఎదురుచూసేవారు.

అవన్నీ ముగిసిన అధ్యాయాలు. కానీ ఈనాడో ? ఉషని పోగొట్టుకున్న వినోద్ – అదే తన అల్లుడు పాపాయి పోషణ కోసరం అంటూ నిముషాలమీద కరుణని పెండ్లి చేసుకొని అమెరికాకి వెళ్ళిపోయాడు. ఈనాడు తన భార్యతో కూతురితో – కాదుకాదు – కూతుర్లతో వస్తున్నాడు. కాని, తనకేం మిగిలింది ... ? తీరని అశాంతి... అంతులేని నిరాశతప్ప. ఒక్కగానొక్క కూతుర్ని పోగొట్టుకున్న తామిద్దరూ మోడుల్లా మిగిలిపోయారు. అన్నపూర్ణ ఆలోచనల్లో కి జారబడిం. రామారావు, "అనూ! ఏంటా పరధ్యాన్నం ? నేను చెబుతున్నదేమైనా వింటున్నావా ? ఇంకా నాలుగేరోజులు! అల్లుడు, పిల్లలు వాళ్ళ వూరెళ్ళి మళ్ళీనెల మొదటివారంలో యిక్కడికి వస్తారట. 'మిగిలిన రోజులు అక్కడే గడుపుతాం' అంటూ వ్రాసాడు, వినోద్..."

భర్త మాటలని అందిపుచ్చుకున్న అన్నపూర్ణ "ఏమండీ ...? నాదొక చిన్న కోర్కె. అప్పుడంటే ఉష మరణించిన క్రొత్తలవి. ప్రియని వదిలి వుండలేనంటూ తీసికెళ్ళిపోయాడు. మరిప్పుడు వారికింకొక పాపాయి కూడా పుట్టింది. మన మనమరాలు ప్రియని యిక్కడేవుంచి వెళ్ళమని అడుగుదామండీ – అల్లుడు కూడా ఒప్పుకుంటాడనే అనిపిస్తున్నది. చూడండి – ఇల్లంతా బోసిపోతూ ఎలావుందో ...!" కంఠం నిండుకరావటంతో మాటలాపేసింది, అన్నపూర్ణ.

"పిచ్చిదానా! అనవసరంగ ఆశలు పెంచుకోకు. ఎవరి బిడ్డలమీద ప్రేమ వాళ్ళకుంటుంది. వినోద్ తన బిడ్డను మనదగ్గర వుంచుతాడటే... ?"

"సవతి తల్లే కదండీ! అందులో వాళ్ళకొక పాపకూడా పుట్టిందిగా! ఈ పాటికి ఎలాగయిన ప్రియ మీద ప్రేమ తగ్గేవుంటుంది, ఆ అమ్మాయికి అదీకాక, కరుణ అక్కడ జాబ్ చేస్తున్నదట కదా! ఇద్దరి పిల్లల్ని సాకటం వాళ్ళకి సులభమంటారా ? ప్రియను మనదగ్గర వుంచుకోటానికి మహారాజులా ఒప్పుకుంటారు. కావాలంటే చూడండి."

భార్య ముఖంలోకి ఒక్కమారుచూచి రామారావు "సరే నీ యిష్టం, నీ కంత నమ్మకముంటే నే నెందుకు కాదనాలి. సరే. అలాగే అడుగు. కానీ నన్నుమాత్రం ఈ

విషయంలో జోక్యం కల్గించుకోమని అడక్కు'' అని అన్నాడు.

''అలా గేలెండి. నేనే కరుణని అడుగుతాను'' అన్నపూర్ణ మనస్సులో అప్పుడే అంతులేని ఆశావీచికలు... ఆనందం దివిటీలా వెలిగిపోతున్న అన్నపూర్ణ ముఖాన్ని చూచి రామారావు బాధగా నిట్టూర్చాడు.

* * *

''మమ్మీ ... మమ్మీ, ఇక్కడచూడు ... ఇంట్లోనే హెలికాఫ్టర్స్ ఎలా తిరుగుతున్నాయో ?!'' సంబరంగ చప్పట్లు చరుస్తూ కరుణని చుట్టేసింది ప్రియ.

''హెలికాప్టర్స్ ఏమిటమ్మా...!'' విస్తుపోతూ అంది, కరుణ.

''ఔను మమ్మీ– అదిగో చూడు అక్కడ...'' సీలింగ్ ఫాన్ కేసి చూపిస్తూ అంది ప్రియ.

పకపక నవ్వింది కరుణ! కడుపు పట్టుకొని మరీ నవ్వింది!!

మమ్మీ ఎందుకు నవ్వుతోందో అర్థంకాని ప్రియ– బుంగమూతి పెట్టుక నిల్చుంది.

# కరుణ

''నా చిన్నారీ...! నీ బుర్ర ఎంత చురుకుగా పనిచేస్తోందే...'' ప్రియని పైకెత్తి ముద్దుల వర్షం కురిపిస్తూ అంది కరుణ.

''ఏమండీ...! విన్నారా!! మీ ముద్దుల కూతురు సీలింగ్ ఫాన్‌ని చూసి హెలికాప్టర్ అంటూంది...'' అంటూ, రామారావు వినోద్‌ల దగ్గరికి తీసికెళ్ళింది ప్రియని.

ఒక్కక్షణం అర్థంకాలేదు వినోద్‌కి. వెంటనే ''ఓ ... అదా !'' అంటూ తనూ నవ్వేసి, ''ఏంలేదు మామగారూ ! మా కక్కడ సీలింగ్‌ఫాన్స్ — అవీ — వుండవుగా. అందుకని...వాటిని హెలికాఫ్టర్స్ అనుకుంది ప్రియ'' అని అన్నాడు.

రామారావు కూడా వాళ్ళ నవ్వులో భాగం కల్పాడు.

''రా తల్లీ ! ఇలా'' అంటూ మనుమరాల్ని పిలిచాడు రామారావు.

''ఉహుఁ నేరాను'' అంటూ కరుణ మెడని మరింత గట్టిగా వాటేసుకుంది ప్రియ.

''కొత్త కదండీ నాన్నగారూ ! కొద్దిగా అలవాటయితే తనే వస్తుంది; పద బుజ్జి మనం అమ్మమ్మ దగ్గరి కెళ్దాం. అమ్మమ్మ ఒక్కతే వంటింట్లో కూచుని మనిద్దర్నీ తిట్టుకుంటూ వుంటుంది.'' ప్రియ నెత్తుకొని లోపలికెళ్తున్న కరుణని మతిలేనివాడిలాగ చూడసాగాడు రామారావు.

''ఏన్నాళ్ళ కెన్నాళ్ళకు 'నాన్నగారూ' అన్న పిలుపుకి నోచుకున్నాను. పరాయి పిల్లయినా ఎంత ఆత్మీయంగ పిల్చింది...'' చెమ్మగిల్లుతున్న కళ్లని పేపర్లో దాచేసాడు రామారావు.

* * *

''అబ్బబ్బా ప్రియా! నీ అల్లరి మరీ మితిమీరిపోతున్నదే! ఇప్పటికిప్పుడు ఐస్‌క్రీమ్ తెమ్మంటే ఎలా తేను...? ఇదేమైనా మనిల్లా... అలా ఫ్రిజ్‌లో పెట్టి యిలా బయటికి తీయటానికి...? అందులో ఇక్కడ దగ్గర్లో అయిస్ పార్లర్ అయినా లేదు. నా బంగారు తల్లివి కదూ! ఇప్పటికి బోర్నవిటా


మొదటి పుస్తకాల జాబితా

1201 ఊరిమే మబ్బులు రూ. 16/- లు
• డా॥ సి. ఆనందారామం

1202 శాంతినిలయం రూ॥ 16/- లు
• లక్ష్మి

1203 ప్రేమమయి రూ॥ 16/- లు
• జొన్నలగడ్డ లలితాదేవి

1012 ఈ తరం కథ రూ॥ 15/- లు
• యద్దనపూడి సులోచనారాణి

చందాదారునిగా చేరే విధానం...
డిపాజిట్ 6 రూ. లు M.O. చేస్తూ పక్కన యిచ్చిన కూపనులో గాని, పోస్టు కార్డు మీద గాని, M.O. కూపను మీద గాని మీకు కావలసిన పుస్తకం నెంబరు గుర్తించి క్రింది చిరునామాకి పంపండి!

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్–500003

ఏపీబీడీ వారికి
అయ్యా మీరు నిర్వహిస్తున్న ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళికలో నన్ను చందాదారునిగా చేర్చుకోగోరుతున్నాను. పథకం తాలూకు నిబంధనలకి బద్ధుడనై వుంటాను— డిపాజిట్ 6 రూ. లు M.O. గా పంపాను. రసీదు నెం. ________ తేది ________. ఈ క్రింద (✓) గుర్తించిన పుస్తకం రూ. 10లకు V.P. పెట్టి పంపించండి!
(1201) (1202) (1203) (1012)

పేరు ________

చిరునామా ________

కత్తిరించండి

కూపన్

'క్లాసులు ప్రారంభ మయినవి'

**1982 ఫిబ్రవరి 20, 21 తేదీలలో**

6వ తరగతిలోనికి ప్రవేశపరీక్షలు జరుగును.

# సైనిక స్కూలు కోరుకొండ (ఏ.పి.)

★ బాలుర వయస్సు 1982 జూలై 1వ తేదీ నాటికి 10–12 సం. మధ్య నుండవలెను. డిఫెన్సులోని, ఎక్సు సర్వీసు ఉద్యోగుల, సర్వీసు ఉద్యోగుల పిల్లలకు, మరియు షెడ్యూలు కులములవారికి ప్రత్యేక రిజర్వేషనులు కలవు.

★ కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించి, చక్కటి హాస్టల్స్ వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో శిక్షణ నివ్వుటలో పేరెన్నికగన్న దక్షిణ భారత దేశమునందలి ప్రప్రథమ విద్యాసంస్థ.

ఫోన్ : 22084



# శ్రీ విద్యా విహార్

(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

లలితానంద నగర్, రింగ్ రోడ్,

గుంటూరు-522 006.

బ్రాంచి : దాసరివారివీధి, (కనకదుర్గా టాకీసు ఎదురువీధి) విజయవాడ-2.

ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలకు,
సైనిక స్కూలులో చదువు వందలాది
మా విద్యార్థులే మీకు నిదర్శనము.

**ఇంగ్లీషు, తెలుగు, మీడియంలో**
**నర్సరీ నుండి 10వ తరగతి వరకు**
**క్లాసులు కలవు**

**P. E. T. లు, హాస్టలు గార్డెనులు కావలెను.**


## కరుణ

తాగెయ్యి పాయంత్రం డాడీ నువ్వూ నేను వెళ్ళి ఐస్ క్రీమ్ తిందాం... ఏం...?'' బుజ్జగిస్తూనే పాల గ్లాసు ప్రియ నోటిదగ్గర పెట్టింది కరుణ.

''నాకేం వొద్దు పో...'' అంటూ ప్రియ గ్లాసు ఒక్క తోపు తోసింది. గ్లాసు ఎగిరి అవతల పడ్డది. బోర్నవిటా అంతా నేల పాలయింది. విసురుగా వెళిన గ్లాసు– అదృష్టం బాగుండి– అక్కడే పారాడుతున్న పాపాయిమీద కాక పక్కన పడ్డది.

''అయ్యయ్యో! ఎంతప్రమాదం తప్పింది'' అంటూ, అన్నపూర్ణ గబుక్కునవచ్చి ఉషను ఎత్తుకొంది

కోపంగా ప్రియనే చూస్తున్న కరుణ– లోనికెళ్ళి వెంటనే ఒక పాతబట్ట తెచ్చింది. దాన్ని ప్రియ చేతికిస్తూ– ''ఊఁ... ఈ నేలంతా శుభ్రంగా తుడువు...'' అంది.

మమ్మీకి చాలా కోపం వచ్చిందని గ్రహించిన ప్రియ మారు మాటాడక కింద కూచొని పాలు తుడవటం మొదలుపెట్టింది.

ప్రియనలా చూచిన అన్నపూర్ణ హృదయం తరుక్కుపోయింది. అదే కన్నతల్లి అయితే బిడ్డనంత కఠినంగా శిక్షిస్తుందా? నిండా మూడేళ్ళయినా నిండని పసికుంకకేం తెల్సు? పనిమనిషిలా పనిచేయిస్తుందా?

''నేను శుభ్రం చేస్తాను– ఇలా ఇవ్వు ప్రియా!'' అంటూ ముందు కొచ్చింది అన్నపూర్ణ.

''అమ్మా! నువ్వూరుకో. ఒక్కమారుపిల్ల చేత శుభ్రం చేయిస్తే ఇంకొక్కమారలా పడేయదు!'' కరుణ అన్నపూర్ణను అడ్డగించింది. విస్మయంగా చూస్తూ వుండిపోయింది అన్నపూర్ణ

బట్ట తీసికెళ్ళి అవతల పడేసి వచ్చిన ప్రియ కరుణ దగ్గరికి రాబోయింది.

''సారీచెప్పు మమ్మీకి'' అంది, యింకా కోపంగానే కరుణ.

''సారీ మమ్మీ!'' అంది దీనంగా ప్రియ.

''అలా... అదీ... ఇప్పుడు మా ప్రియ గుడ్ గాల్'' అంటూ ప్రియని దగ్గరికి తీసుకుంది కరుణ.

అన్నపూర్ణ యిదే మంచి అదను అనుకుందేమో! నెమ్మదిగా మొదలెట్టింది– ''కరుణా ఈ పెంకి ఘటాన్ని ఎలా భరిస్తున్నావ్ నువ్వు?''

"ఏలా అంటే ఏంచెప్పనమ్మా! ఒక్కొక్క మారు ఎంత బంగారు కొండలా వుంటుందో మరొక్కమారు మొండి ఘటమై కూర్చుంటుంది" ప్రియ తల నిమురుతూ అంది కరుణ.

"ఈ పిల్ల ఒక్కతే అయితే ఫర్వాలేదు. చంటిపిల్ల కూడా కదా! అందులో నువ్వు జాబ్ చేస్తున్నావు కూడాను! ఈ పిల్లలతో ఎలా వేగుతున్నావో ఏమో" అన్నపూర్ణ సానుభూతిగా అంది.

"ఏం చెయ్యమంటావు చెప్పమ్మా! ఈ పిల్లలిద్దరితోనే అయితే ఫర్వాలేదు. మీ అల్లుడుగారు కూడా చంటిపిల్లలతో సమానం. ఆయనకి చేతికన్నీ అందివ్వాలి. సమయానికి తిండి కూడా గుర్తు చేయాలి. ప్రియా! నీ గొడవలో పడి చెలికి ఫేరక్స్ పెట్టడమే మర్చిపోయాను. పద నీక్కూడా పెడతాను. ఫేరక్స్‌లో అరటిపండు వేయనా నీకు?"

"హాయ్ హాయ్ మమ్మీ! చెల్లికి కూడా అరటిపండు పెట్టావా?" గంతులేస్తూ కరుణ వెంబడి పరుతీస్తున్న ప్రియనిచూస్తూ తను అడగదల్చుకున్న మాట అడగలేకపోయినందుకు చింతిస్తూ కూచుండి పోయింది అన్నపూర్ణ.

* * *

"అనూ! 'నేను అడుగుతాను, అడిగి ఒప్పిస్తాను' అని అన్నావుగా! ఏదీ యింకా అమ్మాయిని అడిగినట్టు లేదే! వాళ ప్రయాణం ఎల్లుండే. నీకు తెలుసుకదా!" ఉషని ఉయ్యాలలో వేసి వూపుతున్న భార్యచెంతకి నడిచాడు రామారావు.

"ఏదీ! అడగటానికి తగ్గ అవకాశమే రాలేదే! ఎంతసేపూ ఈ ప్రియ మమ్మీమమ్మీ అంటూ కరుణ వెంబడే తిరుగుతూంది" విసుక్కుంది, అన్నపూర్ణ.

"ఏ మాటకామాటే చెప్పాలి అనూ! ఆ అమ్మాయిని చూస్తే సవతి తల్లి అని ఎవరైనా అనుకుంటారా?" రామారావు ప్రశ్నకి వెంటనే సమాధానం చెప్పలేకపోయింది అన్నపూర్ణ.

"ఆ మాట నేను పూర్తిగా కాదనను. కానీ, ఇప్పుడయితే ఉష ఆర్నెల పసిగుడ్డు కాబట్టి దీనిమీదంత ప్రేమ పెరగలేదు. అదే రేపు ఉష కాస్త పెద్దదై కబుర్లు మొదలెట్టి ఆటపాటలతో తల్లిని మురిపిస్తే—ఇంకెక్కడి ప్రేమ? అప్పుడే పరాయిదయిపోతుంది మన ప్రియ!"

"నాకుమాత్రం నీ మాటల మీద గురి కుదరటంలేదు. ఈరోజుచూడు — షికారుకని బయలుదేరారు కదా భార్యాభర్తలు. ఉషనయినా ఇంటిదగ్గర వదిలి పెట్టడానికి ఒప్పుకుంది కాని కరుణ, ప్రియని మాత్రం ఇంట్లో విడిచిపెట్టలేదు."

"ఆ సంబడం ... చంటిపిల్లతో బయటికెళ్ళటం — 'చీదర' అని వదిలిపెట్టింది ఉషని" ఉయ్యాలని మరోకమారు గట్టిగ వూపింది అన్నపూర్ణ.

* * *

"మమ్మీ! నా బట్టలు కూడా సూటుకేసులో సర్దుతావుకదూ!" సీరియస్‌గా అంది ప్రియ, సూటుకేసు ముందు కూచుని బట్టలు సర్దుకుంటున్న కరుణతో.

"ఏం! ఎందుకొచ్చింది నీకా సందేహం?" ఆశ్చర్యంగా అడిగింది కరుణ.

"ఇదిగో! ఈ అమ్మమ్మే ... నీ బట్టలెందుకు సర్దడం, అంటూంది చూడు మమ్మీ" జవాబుకా అన్నట్టు కరుణ ముఖంకేసి చూచింది ప్రియ.

అన్నపూర్ణ కరుణ దగ్గిరికి వచ్చి కూచుంది. తననిచూచి లేవబోయిన కరుణను వారించింది

"కూర్చో కరుణా — లేవకు, ప్రొద్దుట నుండి నీతో ఓ విషయం చెప్పాలని — కాదు కాదు — అడగాలని అనుకుంటున్నాను. రేపే కదూ మీ ప్రయాణం?" అంది అన్నపూర్ణ.

"ఔనమ్మా! రేపే — మద్రాసు వెళ్ళి అక్కణ్ణించి బొంబే ఫ్లైట్ కేచ్ చేస్తాము" అంది కరుణ.


"చూడమ్మా! నా కూతుర్లాంటిదానివి. నే నడిగేదాంట్లో తప్పేమైనా వుంటే మన్నించు."

"అదేంటమ్మా, అలా మాట్లాడుతున్నారు? చిన్ననాడే తల్లిని కోల్పోయి సవతి తల్లి చేతిలో పడరాని పాట్లుపడి కన్నతల్లి ప్రేమానురాగాలకు కరువయిన నేను — మళ్ళీ ఇన్నాళ్ళకు నీలో నా మాతృమూర్తిని చూసుకుంటున్నానమ్మా! బిడ్డదగ్గర తల్లికి సంకోచాలుండకూడదంటారు. అసలు నేనే నిన్నూ—నాన్నగారిని ఓ సహాయం చేసిపెట్టమని అడగాలనుకుంటున్నాను."

ఈమారు విస్తుపోవటం అన్నపూర్ణ వంతయింది. వెన్వెంటనే ఆమెకు పరిస్థితి అర్థమయింది. వెదుకపోయిన తీగ కాలికి చుట్టుకోబోతూంది. తానడగబోయేది కరుణ అడగనున్నదా?! సంబరపడి పోయింది, అన్నపూర్ణ.

"అడుగమ్మా! చిన్నదానివి, నువ్వే ముందడుగు ..." అంది అన్నపూర్ణ.

"మరేంలేదమ్మా! మీరు చూస్తున్నారు కదా! ఈ ఇద్దరు పిల్లలతోనూ వేగలేక చస్తున్నాను మరీ యీ పెద్దదానితో. తెలిసీ తెలియని వయసు ఈ ప్రియది. అదంటారా — పాలుత్రాగే పసిపాప. ఇద్దరం






## 11-12 1981 శుక్రవారం మొదలు 17-12-1981 గురువారం వరకు

మేషం : వారమంతా శుభంగా మీకు యోగ్యదాయకమే. సర్వానుకూలత చేకూరగల వారం. కనిష్ఠులను గూర్చియో, సంతానాన్ని గూర్చియో, ఆలోచనలేవో రేకెత్త నున్నవి. మీకు సంబంధించిన వ్యాపారంలో మార్పులు చేయవలసి రావటమే గాక, విస్తరణకు అవకాశ మున్నది. స్త్రీలకు : వృత్తి, ఉద్యోగ సమస్యలు పరిష్కారం కాగలవు.

వృషభం : దూర బంధువులనుండి మంచి వార్తలేవో వినగలరు. ఆదాయాభివృద్ధికి, వ్యాపార ప్రగతికి అనుకూలవారం. ఇసుక వ్యాపారం, కార్ఖాన వ్యాపారం ఒక వేళ భారీ వ్యాపారమయితే అదీ బాగా సాగిపోతుంది. స్త్రీలకు : జీవితంలో నూతనాధ్యాయం కానున్నవారం.

మిథునం: దూర ప్రాంతాలనుండి అనుకూల వార్తలు వినగలుగుతారు. ఆరోగ్యలోపం గలదు. అర్ధాష్టమశని కారకుడు. శని గ్రహప్రీతి, శ్రోత్రాదుల అవసరం. వ్యాపారం పెద్దగా అనుకూలంగాక పోయినా మీకు నష్టం మాత్రం లేదు. పోటీవారి పోటీ హెచ్చే సమయం. స్త్రీలకు : శుభ కార్యానుకూలత. లబ్ధిగల వారం.

కర్కాటకం: సాహిత్య రంగంలో కొందరకు, న్యాయవాద వృత్తిలో కొందరకు, కంట్రాక్టు, వ్యవహారాలలో కొందరకు ప్రగతి కనిపించగలవారం. కోర్టు వ్యవహారాలుంటే పెద్దగా అనుకూలత చెప్పవీలులేదు. గాయక వర్గానికి, హరిదాసులకు. 'రేడియో' గాయకులకు నూతనావకాశాలుండ గలవు. స్త్రీలకు అన్ని విధాల అభివృద్ధి చెప్పదగిన వారం.

సింహం: అనుకోకుండా ఖర్చు పైన పడుతుంది. అనవసర విషయాలలో జోక్యం కలుగ జేసికొని, ఇబ్బందులకు గురి కావటం తటస్థిస్తుంది. మాటల్లో, చేతల్లో నూతన వ్యక్తులతో స్నేహం చేయుటంలో జాగ్రత్త అవసరం. స్త్రీలకు : వస్తువులు పోగొట్టుకోవటం బేరసారాలలో అనానుకూలత చెప్పదగిన వారం.

కన్య: నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడగలవు. నూతన ఉద్యోగాలకు, వ్యాపారానికో, క్రయ విక్రయాలకో, రాజకీయ వ్యవహారాలలో ప్రగతి సాధించాలనీ, క్రీడావనివరంగా మేలు పొందదలచిన వారికి అనుకూల వారం. స్త్రీలకు: నిశ్చయించుకొన్న ప్రయాణాలు జరగటం, నూతన పరిచయాలేర్పడంటం. వయస్సులో ఉన్నవారి శుభ కార్యానుకూలతకు అవకాశం గలవారం.

తుల: ఏదో మేలు జరుగనున్నదని ఆశించిన వ్యవహారాలలో ఆదాయంలో, రావలసిన ధనం చేతి కందటంలో ఆశాభంగమున్నది. చిక్కిన అవకాశాలు జారిపోకుండా చూచుకోండి. క్రయ విక్రయాలలో లాభించుటకు బదులు నష్టంరావచ్చు. స్త్రీలకు: మనోవ్యథ. అనానుకూలతగల వారం.

వృశ్చికం: మీరు పట్టు బట్టి సాధింపలేని కార్యాలుండవు. సాధారణంగా జరిగే వ్యవహారాలు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాగిపోతాయి. ఒకానొక వ్యవహారంలో మిత్ర సహాయం వలన లాభం పొందనున్నారు. వస్తువులు ఏవైనా మతిమరపు వలన పోగొట్టుకొంటారేమో? జాగ్రత్త. స్త్రీలకు: శుభ కార్యం నిమిత్తం ప్రయాణాలు, కొందరకు విదేశ పర్యటనకు అనుకూల వారం.

ధనస్సు : మీ వ్యాపారం సర్వానుకూలంగా నెరవేరగలవారం. ఆశించిన బంధు మిత్ర సహాయం, వ్యవహార విజయం, భూ సమస్యా పరిష్కారం సంభవం. స్త్రీలకు: నూతన సమస్యలు రేకెత్తటం, ఆరోగ్యం లోపించటం సంభవం. పోటీవారితో కీచులాటలుండ గలవు.

మకరం: ఏ వ్యవహార పరిష్కారానికి దిగినా, ఏ రంగంలో ప్రగతి సాధనకు దిగినా, ఏకార్య క్రమంచేపట్టినా. ఏ శుభకార్యం తలపెట్టినా, అనుకూలత గలదని గ్రహించండి. చాలా కాలంగా దూరంగా పోయిన మిత్రులు దాపునకు రాగలరని గ్రహించండి. స్త్రీలకు: సంసార సుఖం, ఆనందం, అనుకూలత, ఆదాయం, అనుకూల వార్తా శ్రవణం గల వారం.

కుంభం: భరీ వ్యాపారం, చిత్ర రంగానికి సంబంధించిన దైనా, పత్రికా ప్రకటనకు అనుకూలము గలదైనా, రచనా విధానానికి సంబంధించినదైనా బ్యాంకు, ఉద్యోగమైనా, మీకు సర్వానుకూల దాయకం కాగలదని గ్రహించాలి. స్త్రీలకు: నూతన వ్యవహారానుకూలత, ఉద్యోగ ప్రాప్తి కొందరకు చెప్పదగిన అంశం.

మీనం: శుభ దాయక వారం. అంతాగాక పోయినా చివరి రెండు రోజులైనా సర్వానుకూల దాయకములు కాగలవు. ఆరోగ్యలోపంలేదు. విజృంభించి, నిర్దిష్ట కార్యక్రమానికి, కార్యసాధనకు దిగవలసిన వారం. స్త్రీలకు : లబ్ధి, సుఖ శాంతులు, సంతానం వలన ఆనందోత్సాహాలుండ గలవు.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

వుద్యోగస్తులవటంవల్ల తొమ్మిదింటికి యిల్లు వదిలినమేం ఏ సాయంత్రానికో గాని తిరిగి రాం..."

ఇక ఆగలేకపోయింది అన్నపూర్ణ.

"అదేనమ్మా కరుణా! నే నంటున్నది — అదే. ప్రియని, ఉషని ఇద్దర్నీ మీ వద్ద వుంచుకొని చూసుకోవటం మీకు చాలా కష్టం."

గబుక్కున అందుకుంది కరుణ — 'నా అవస్థ బాగా అర్థం చేసుకున్నావమ్మా!

### కరుణ

అందుకే అంటారు కూతురి కష్టాలు తల్లికి కాక ఇంకెవరికి తెలుస్తాయని. నాన్నగారూ మమ్మా ఒప్పుకుంటే ప్రియని..."

"ఆఁ! ... ప్రియని" అన్నపూర్ణ కంఠంలో ఆత్రం గమనించింది కరుణ.

"ప్రియని మాతోపాటు అమెరికా తీసికెళ్ళి పోతాం. అమ్మ అవసరం అనుక్షణం కావల్సింది దానికి యీ వయసులోనే! ఇక ఉష విషయమంటారా? అదింకా పాలుతాగే పసికూన..."

ఇంకేదో చెప్పబోతున్న కరుణ కేసి చూస్తూ "కరుణా!" అంది అన్నపూర్ణ 'ఇది నిజమేనా' అన్నట్లు.

"మమ్మీ! మనమక్కడ, చెల్లి యిక్కడ" అంది ప్రియ తల్లికేసి చూస్తూ.

అమ్మమ్మ చేతుల్లో ఆడుకుంటున్న ఉష కన్న తల్లి కేసి చూస్తూ నవ్వింది — ఏదో అర్థమయినట్లు.